Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక: 113 హైదరాబాద్ శుక్రవారం 5 -01 - 2024 పేజీలు: 8 రూ.4/-




### రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే

## నా తండ్రి కల...


- కాంగ్రెస్‌లో వైఎస్ఆర్‌టీపీ విలీనం...
- కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల...



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలో గురువారం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఈ సందర్భంగా షర్మిలకు వారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. షర్మిల వెంట ఆమె భర్త అనిల్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. తాను వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడుస్తున్నానన్నారు. ఆయన జీవితమంతా కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ లో వైఎస్ఆర్ టీపీని విలీనం చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. దేశంలో అతిపెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని తెలిపారు. రాహుల్ గాంధీ జోడో యాత్రతోనే కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం తన తండ్రి కలగా చెప్పారు. ఆ కలను నిజం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కోసం తాను తెలంగాణలో పోటీ చేయలేదని.. దేశంలోని అన్ని వర్గాలను ఏకం చేసిన ఘనత కాంగ్రెస్ దేనని షర్మిల తెలిపారు.

## తెలంగాణలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు

- 11న ఎన్నికల నోటిఫికేషన్..29న ఎన్నికలు
- ఫిబ్రవరి 1న ఎన్నికల ఫలితాలు




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డిలు శాసన సభ ఎన్నికల్లో గెలుపొందడంతో తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. దీంతో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికలకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. 18వ తేదీన నామినేషన్ల గడువు ముగియనుంది. 19వ తేదీన నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఇస్తారు. 29వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1వ తేదీన ఫలితాలు వెల్లడిస్తారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

## కెసిఆర్‌ను పరామర్శించిన జగన్...

- కెసిఆర్ నివాసంలో గంటపాటు గడిపిన ఏపీ సీఎం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఏపీ ముఖ్యమంత్రి జగన్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నివాసానికి చేరుకున్నారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఆయన బేగంపేట విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చారు. ఎయిర్ పోర్టులో బిఆర్ఎస్ నేతలు జగన్ కు స్వాగతం పలికారు. అనంతరం జగన్ అక్కడి నుంచి నేరుగా బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లో ఉన్న కెసిఆర్ నివాసానికి వెళ్లారు. కెసిఆర్ నివాసం వద్ద జగన్ కు కెటిఆర్ ఆహ్వానం పలికి, లోపలకు తీసుకెళ్లారు. ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న కెసిఆర్ ను జగన్ పరామర్శించారు. దాదాపు గంటసేపు కెసిఆర్ నివాసంలో జగన్ గడపనున్నారు. లంచ్ మీటింగ్ కూడా ఉందని తెలుస్తోంది. వీరి మధ్య రాజకీయ చర్చలు జరిగే అవకాశం ఉంది. సమావేశం ముగిసిన తర్వాత జగన్ విజయవాడకు తిరుగుపయనమవుతారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన మెగాస్టార్ చిరంజీవి



**తెలంగాణ వీణ/స్టేట్ ఇంచార్జ్:** రాష్ట్రడిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లుని గురువారం రాత్రి ప్రజాభవన్ లోప్రముఖ సినీ నటుడు మెగా స్టార్ చిరంజీవిఆయన సతీ మణి సురేఖలుమర్యాద పూర్వ కంగా కలిశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కాశ్మీర్ నుంచి తెప్పించిన శాలువాతో చిరంజీవిసత్కరించారు. చిరంజీవి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి భట్టి విక్రమార్కసత్కారం చేశారు. ఆయన వెంట కుమారుడు సూర్య విక్రమాదిత్య ఉన్నారు.

### నాలుగు నెలల తర్వాత మరోసారి

## ప్రజాపాలన ఉంటుంది

ప్రజాపాలన అభయహస్తంపై ఆందోళన అవసరం లేదన్న సీఎస్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ప్రజాపాలనలో భాగంగా ఐదు గ్యారెంటీలకు అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇచ్చింది. ఇందులో యువ వికాసం మినహా మిగతా ఐదు గ్యారెంటీలకు ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ప్రజాపాలన – అభయహస్తం దరఖాస్తులపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల ఓ ప్రకటన చేశారు. ప్రజాపాలన డిసెంబర్ 28న ప్రారంభమైందని జనవరి 6వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని.. పొడిగించడం ఉండదని స్పష్టం చేశారు. దీంతో చాలామంది ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సీఎస్ శాంతికుమారి చెబుతూ, మరో నాలుగు నెలల తర్వాత మరోసారి ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి నాలుగు నెలలకు ఓసారి గ్రామాలు, పట్టణాలలో ప్రజాపాలన ప్రత్యేక సభలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

## బస్ భవన్‌లో అద్దె బస్సు యజమానులతో చర్చలు సఫలం

- టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్
- సమస్యల పరిష్కారంపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బస్ భవన్‌లో అద్దె బస్సు యజమానులతో జరిగిన చర్చలు సఫలమైనట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. అద్దె బస్సుల యజమానుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గురువారం వారితో టీఎస్ఆర్టీసీ అధికారులు చర్చలు జరిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లా డుతూ హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో గురువారం అద్దె బస్సు యాజమానులతో టీఎస్ఆర్టీసీ యాజమాన్యం సమావేశమైందని ఈ సందర్భంగా ఐదు అంశాలను వారు టీఎస్ఆర్టీసీ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. వాటిపై సంస్థ ఉన్నతాధికారులతో కలిసి చర్చించి ఈ సమస్యల పరిష్కర సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు టీఎస్ ఆర్టీసీ ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సులను పరిశీలించిన తర్వాత.. ఆ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుందని అద్దె బస్సు యాజమానులకు తెలియజేశామన్నారు. ఇందుకు వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

### మంత్రిని కలిసిన యజమానులు

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురవారం ఉదయం అద్దె బస్సు యజమానులు కలిశారని తమ సమస్యల్ని పరిష్కరించాలని కోరినట్లు సజ్జనార్ తెలిపారు. ఈ అంశంపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రి తనను ఆదేశించినట్లు వెల్లడించారు.‘అద్దె బస్సు యాజమానులు కొన్ని అంశాలను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. మహాలక్ష్మి పథకం

వివరాలు 2లో

### ఆరు గ్యారెంటీలను ఆలస్యం చేయడానికే

## అభయహస్తం దరఖాస్తులు

- కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పథకాలకు ఏవిధంగా జత చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం తీరుపై విరుచుకపడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



2లో

## బస్ భవన్‌లో అద్దె బస్సు యజమానులతో చర్చలు సఫలం

(మొదటి పేజీ తరువాయి)

అమలు తర్వాత ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి ఈ రోజు సుదీర్ఘంగా చర్చించాం. రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైంది. ఆ కమిటీ అన్ని అంశాలను శాస్త్రీయ కోణంలో పరిశీలిస్తుంది. సంస్థ బస్సులు, అద్దె బస్సుల డేటాను క్రోడికరించి.. ఒక నిర్ణయం తీసు కుంటుంది. దీనిపై అద్దె బస్సు యాజమానులు సానుకూలంగా స్పందించారు' అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు.

## రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం ఛిన్నాభిన్నం చేసింది

**- క్షేత్రస్థాయిలో పని చేసే విఆర్ఏ, విఆర్ఓలను రెవెన్యూ శాఖకు దూరం చేసింది - తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**

**- మంత్రి పొంగులేటి, సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపిన లచ్చిరెడ్డి**




**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం ఛిన్నాభిన్నం చేసిందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పని చేసే విఆర్ఏ, విఆర్ఓలను రెవెన్యూ శాఖకు దూరం చేసి పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన ఆక్షేపించారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని సరి చేసే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ స్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో పని చేసిన విఆర్ఏ, విఆర్ఓలకు గత ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి జీతాలు ఇవ్వడం ఒక సమస్యకు పరిష్కారం లభించిందని కోదండరాం అన్నారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సైతం త్వరగా పరిష్కరించాలని కోదండరాం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ ఉద్యోగుల జేఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, రెవెన్యూ ఉద్యోగుల జేఏసి చైర్మన్ వి. లచ్చిరెడ్డితో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ విఆర్వోలను, విఆర్ఏలను ఇతర శాఖల్లోకి పంపించడంతో సర్వీసును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇష్టానుసారంగా వారిని బదిలీలు చేశారని, వీరంతా పాత సర్వీసును కోల్పోయి కొత్త శాఖల్లో, కొత్త ఉద్యోగులుగా మిగిలిపోయారన్నారు. కొందరికైతే జీతాలు కూడా సరిగ్గా రావడం లేదని ఆయన తెలిపారు.

### రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు దూరం చేసింది: లచ్చిరెడ్డి

రెవెన్యూ ఉద్యోగుల జేఏసి చైర్మన్ వి. లచ్చిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ, క్షేత్రస్థాయిలో పని చేసే అధికారులు లేకుండా చేసిందని ఆయన ఆరోపించారు. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు దూరం చేసిందని, ఉద్యోగుల సమస్యలను పెండింగ్‌లో ఉంచిందని ఆయన ఆరోపించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విఆర్ఏల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆయన తెలిపారు. ఐదు నెలలుగా జీతాలు లేక 20 వేల విఆర్ఏల కుటుంబాలు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ఒకటో తేదీన ముఖ్యమంత్రిని కలిసి వివరించగా, మూడో తేదీన సమస్యను పరిష్కరించారని ఆయన ఆదేశాలిచ్చారన్నారు. విఆర్ఏలకు ఐడీ నంబర్లు ఇవ్వాలని, వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినందుకు సిఎంకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. విఆర్ఏల సమస్యలను పరిష్కరించినందుకు మంత్రి పొంగులేటి, సిఎం రేవంత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్ల సంఘం అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, పూల్ సింగ్,విఆర్ఏల నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

# మీకు నేనున్నా...!

**- చుంచుపల్లి ఎర్రజెండా లీడర్ భరోసా**

**- మాఫియాకు ఆ లీడర్ అండదండలు**

**- అనుమతులు లేకుండా విచ్చలవిడిగా కట్టడాలు**

**- ఆపలేకపోతున్న అధికారులు**

**- ప్రభుత్వ కల్వర్టు కూల్చేసిన చర్యలు శూన్యం**

**- మంత్రి కలెక్టర్ దృష్టి సారించాలని విజ్ఞప్తి**







**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** మీకు నేనున్నా.. మీ పనులకు ఎవరు అడ్డురారు.. అది అక్రమమైన సక్రమమైన సరే అంటూ చుంచుపల్లి మండలం ఎర్రజెండా పార్టీ లీడర్ భరోసా ఇస్తుండడం చర్చనీయాంశంగా మారింది. చుంచుపల్లిలో జరుగుతున్న మాఫియా పనులకు ఈ ఎర్రజెండా పార్టీ లీడర్ కొమ్ముకాస్తూ అండగా ఉంటున్నాడనే ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న చుంచుపల్లి మండలంలో భూ దందాలు అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయి. ఈ మండలంలో 1/70 యాక్ట్ ఉన్నప్పటికీ భూ దందాలతో పాటుగా కమర్షియల్ మాఫియా కొనసాగుతుండడం చర్చకు దారి తీస్తుంది. మూడంతస్తులు నాలుగు అంతస్తులు ఐదంతస్తుల బిల్డింగుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిర్మాణాలు వెనక ఎర్రజెండా లీడర్ ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. చుంచుపల్లిలో ఏ నిర్మాణం జరగాలన్న నిర్మాణదారుడు ముందుగా ఎర్రజెండా పార్టీ లీడర్లు కలిసిన తర్వాతనే "ముడుపులు" ముచ్చట కొనసాగింపు ఉంటుందని కొంతమంది బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం.

### ప్రభుత్వ కల్వర్టు కూల్చివేత వెనక ఆ లీడర్..


చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న ప్రభుత్వ కల్వర్టును దారుణంగా కూల్చివేయడం వెనక ఎర్రజెండా పార్టీ లీడర్ ఉన్నట్లు ప్రచారం ఉంది. కల్వర్టు అడ్డుగా ఉందని సాకుతో ప్రభుత్వ కల్వర్టునే బహిరంగ కూల్చివేయడం చర్చనీయాంశంగా మారింది. ఎంత ధైర్యం ఉంటే ఆ కల్వర్టును కూల్చేశారో అధికారులకే తెలియాల్సి ఉంది. స్పష్టమైన అనుమతులు లేకుండా కల్వర్టును కూల్చడం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఎర్రజెండా పార్టీ లీడర్ అండదండలతోనే చుంచుపల్లి కేంద్రం పరిధిలో అక్రమ కట్టడాలు భూదందాలు జరుగుతున్నాయనే ప్రచారం జరగడం గమనార్హం.

### మంత్రి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించాలి..

విద్యానగర్ గ్రామ పంచాయతీలో జాతీయ రహదారికి అటు ఇటు వైపు ఉన్న కల్వర్టులలో ఒక కల్వర్టును కూల్చివేసి ధ్వంసం చేయడం పట్ల ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కల్వర్టు కూల్చివేత పై కొందరు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోవడంలో వెనుక ముందు అవుతున్నట్లు తెలుస్తోంది. కల్వర్టు కూల్చివేత ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# మల్కాజిగిరి సర్కిల్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..

**- అక్రమ నిర్మాణాలపై చర్యలు ఏవి? - అక్రమ నిర్మాణాలకు అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు..?**









**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ పరిదిలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ప్రధాన రహదారి పక్కనే అనుమతులకు విరుద్ధంగా వెలుస్తున్న నిర్మాణాలపై అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటంతోనే నిబంధనలను ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికులు ఆరొపిస్తున్నారు. నేరేడ్ మెట్ నుంచి మల్కాజిగిరి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే కమర్షియల్ నిర్మాణాలతో పాటు ఆదనపు అంతస్తులు వెలుస్తున్నా అధికారులు మాత్రం ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు ఏలాంటి చర్యలు తీసుకున్న దఖాలలు కనిపించడం లేదని దీనికి సిబ్బంది కొరతతో పాటు నాడు ఎన్నికల నిర్వహన, నేడు ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు బిజీగా ఉడటంతో ఇదే అదనుగా చూసుకుని దర్జాగా అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని తెలుస్తోంది. వినాయక్ నగర్ , మల్కాజిగిరి, నేరేడ్మేట్, ఈస్టు ఆనంద్ బాగ్ , మౌలాలీ, గౌతంనగర్ డివిజన్ల పరిధిలో వెలుస్తోన్న సెల్లార్లు, కమర్షియల్ నిర్మాణాలు, ఆదనపు అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్న అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు ఆరొపిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్లు , టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ స్పందించి ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కొరుతున్నారు.

# ఆరు గ్యారెంటీలను ఆలస్యం చేయడానికే అభయహస్తం దరఖాస్తులు

**- కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పథకాలకు ఏవిధంగా జత చేయాలి**

**- రాష్ట్ర ప్రభుత్వం తీరుపై విరుచుకపడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలును ఆలస్యం చేయడానికే ప్రజాపాలన – అభయహస్తం దరఖాస్తుల పేరుతో ప్రజలను ఆందోళనకు గురి చేస్తోందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి ఆరోపించారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా పథకాలకు వాటిని జత చేయాలని ఎలా అడుగుతున్నారని ప్రశ్నిం చారు. తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్న లబ్ధిదారుల సమాచారంతో పథకాలను అమలు చేసే అవకాశం ఉందని, అభయహస్తం రాజకీయ లబ్ది కోసం తప్ప.. సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదన్నారు.దరఖాస్తు పత్రాలను రూ. 50 వరకు విక్రయించే పరిస్థితి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అభయహస్తం దరఖాస్తు ఇవ్వకుంటే పేదలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందించలేమని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ దరఖాస్తులు లేకుండానే హామీల అమలుకు ఎన్నో సదుపా యాలు ఉన్నాయని, ప్రధాని కిసాన్ సమ్మాన్, రైతు భరోసా డేటా ఉన్న తరువాత మళ్లీ రైతుబంధు కోసం వివరాలు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. న్యాయ విచారణతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపిం చాలన్నారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ మెడిసిన్ గడువు ముగిసిందని చెబుతున్నారని కానీ మోడీ దేశాన్నే కాదు ప్రపంచాన్ని నడిపించే సంజీవిని అని గుర్తుంచుకోవాలని చురక అంటించారు. రాహుల్ గాంధీ ఉన్నంత కాలం మోడీ మెడిసిన్ బాగా పనిచేస్తుందన్నారు. అసలు ఇప్పటి వరకూ రాహుల్ గాంధీ మెడిసిన్ ఫార్ములానే తిరస్కరణ అయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలోకి సిబిఐ రాకుండా గత ప్రభుత్వం అడ్డుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అవకాశం వచ్చిందని సిబిఐకి ప్రభుత్వం లేఖ రాయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణతో పాటు న్యాయ విచారణ కావాలని తాను కోరానని కానీ గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్న చందంగా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. తనపై కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు.అయోధ్య రామమందిరం హిందువుల విశ్వాసానికి ప్రతీక, మన జాతికి చిహ్నామని తెలిపారు. దేశం మీద దాడి చేసి మన సంస్కృతి, ఆచా రాలను దెబ్బ తీసిన విదేశీయులకు వ్యతిరేకంగా, బానిస మనస్త త్వం నుంచి బయట పడటానికి ప్రతీక రామ మందిరం అన్నారు. 14 నుండి 22 వరకు పుణ్యక్షేత్రాలు, ప్రార్థన మందిరాలలో స్వచ్ఛ త అభియాన్ తమ పార్టీ చేపడుతుందన్నారు. ఈనెల 22న రామా లయ ప్రాణ పతిష్ట సందర్భంగా ప్రజలంతా ఇల్లు అలకరించుకుని సాయంత్రం 5 గంటలకు దీపాలు వెలిగించాలన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన పరకాలను అభివృద్ధి పరచాలి

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు.**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఉద్యమ పురిటిగడ్డ పరకాల ఎప్పటినుండో తాలూకా నుండి ఒక చరిత్ర కలిగిన పరకాలను గత పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యని గురిచేయడంతో నేడు ఒక కు గ్రామంగా మారిందని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పరకాల మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి మాట్లాడుతూ గత పాలకులు పరకాలను అన్ని రకాల అభివృద్ధికి అడ్డుపడ్డారని మీరు నర్సంపేట అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత ఉందని అలాంటి వ్యక్తి పరకాల రావడం చాలా సంతోషమని పరకాలను కూడా అన్ని రకాల అభివృద్ధి పరచాలని కోరారు అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తి చేసి పరకాల ప్రజల ఆకాంక్షల నెరవేర్చాలని కోరారు. ఉద్యమ వీరుల పొరుగడ్డ పరకాలను అమరవీరుల జిల్లా చేసేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపక్షాల సహాయ సహకారాలతోని పరకాలను తమ వంతుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమములో రాష్ట్ర నాయకులు దేవునోరి మేఘనాథ్ మేకల రాజీవీర్ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి కౌన్సిల ర్ కొలనుపాక బద్రయ్యా బెజ్జెంకి పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

# బిసిలు ఐక్యంగా ఉండాలి



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జడ్పీ క్యాంప్ ఆఫీసులో గౌరవ జడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ బీసీలు ఐక్యతతో ముందుకు నడవాలని ఈ ప్రభుత్వం బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుంది అని రాజకీయంగా అనేక ఉన్నతమైన అవకాశాలు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారిని తెలియజేశారు సంఘ అధ్యక్షుడు రాజగోపాలాచారి మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే ఆళ్ల నాని గారు బీసీలంతా నా వాళ్ళు అని రాజకీయ అవకాశాలు ఎక్కువ శాతం కల్పించిన ఏకైక ఎమ్మెల్యే అని రాబోయే రోజుల్లో బీసీలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు విటల్ కుమార్, జిల్లా బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యేసు రాజు, నాగ వంశీయ సంఘ అధ్యక్షులు బాయి వెంకట్రావు ఈదలాడ నాని, కుమార్, తనూజ్, కృష్ణ బాబు తదితరు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అయోధ్య కోటి అక్షింతల శోభాయాత్ర

**- రామ నామస్మరణతో మార్మోగిన పురవీధులు**

**- వెల్లి విరిసిన ఆధ్యాత్మిక శోభ్న పెల్లు బికిన భక్తి బావం**

**తెలంగాణ వీణ/రాజేంద్రనగర్:** శ్రీరామ జన్మభూమి అయోధ్యలో నిర్మింపబడుతున్న రామ మందిరం నుంచి వచ్చిన అక్షిత కలశాలతో గురువారం అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు పోచమ్మ గడ్డ కేంద్రంలోని స్థానిక శ్రీ పోచమ్మ దేవాలయంలో అక్షిత కలశాలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం నుండి చప్పుళ్ల నడుమ అక్షిత కలశాలను తలపై ఎత్తుకొని కాషాయ జండాలతో జై శ్రీరామ్ అంటూ నినాదాలతో భజన సంకీర్తనలతో పోచమ్మ గడ్డ, సంజయ్ వాడ పురవీధుల గుండా భక్తజనం అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహిం చారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి అక్షత కలశాలకు పూజలు చేశారు దీంతో పట్టణ పరిస రాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది ప్రతి ఒక్కరి లోనూ భక్తి భావం పెల్లుబికింది ఈ శోభయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేందర్ మాట్లాడుతూ కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం రామచంద్రుని 800 సంవత్సరాల కల నేటికి తీరిందని ఈ పవిత్రమైన అక్షింతలను జనవరి 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు పట్టణ పరిసర ప్రాంతం గ్రామాలలో ప్రతి ఇంటికి అయోధ్య నుంచి వచ్చిన అక్షతలను పంపిణీ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని 22వ తేదీ ప్రాణ ప్రతిష్ట రోజున ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో దీపాలను వెలిగించి భక్తి ని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శీలం రవి బిజెపి బిజెపి పార్టీ నాయకులు పట్టణ పుర ప్రముఖులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## సెంట్రల్ టెలికాం అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా రమణ గొని శంకర్ నియామకం

**- ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు**

**తెలంగాణ వీణ/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ సెంట్రల్ టెలికాం అడ్వైజరి బోర్డు మెంబర్ గా నియమితులు కావడం సంతోషదాయకమని 11 వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పోలోజు శ్రీధర్ బాబా ఆధ్వర్యంలో రమణ గోలి శంకర్ కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కమిటీ సభ్యులు గోశిక పురుషోత్తం, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ వనం ధనుంజయ,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బడుగు కృష్ణ,బూతు అధ్యక్షులు గోశిక భావనఋషి, నాయకులు గోశిక మురళి, బుడ్డా సురేష్,అమృతం దశరథ, గోశిక నరహరి పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి "రెండో విడత ప్రజా ఆశీర్వాద యాత్ర"

**తెలంగాణ వీణ/దెందులూరు:** ఏలూరు రూరల్ మండలంలోని పైడిచింతపాడు గ్రామంలో ప్రజలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య దెందులూరు ఎమ్మెల్యే శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి రెండో విడత ప్రజా ఆశీర్వాద యాత్రను గురువారం చేసారు.పైడిచింతపాడులో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం కొల్లేరు ప్రజలు పలికారు.పండుగ వాతావరణంలో పెద్ద ఎత్తున కాల్చిన బాణాసంచా, తీన్మార్ డప్పుల మోతలు, జై జగన్, జై అబ్బయ్య చౌదరి నినాదాలతో కొల్లేరు ప్రాంతం మారు మ్రోగింది.దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ఎమ్మెల్యే మొదలు పెట్టారు.ఆడపడుచుల ఆత్మీయ హారతులు, యువకుల కరచాలనాలు, ఏలూరు రూరల్ మండల ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు, మరియు ప్రజల ఆశీస్సులతో కొనసాగిన పాదయాత్ర పెద్దాయన రామచంద్ర రావు , ఎమ్మెల్సీ శ్రీ జయమంగళ వెంకట రమణ గారు, కైకలూరు ఎమ్మెల్యే శ్రీ దూలం నాగేశ్వరరావు ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు జెడ్పీ చైర్మన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఇతర నేతలు మరియు అశేష జనవాహినిలో సమక్షంలో ఘనంగా జరిగిన "కొల్లేరు ఆత్మీయ సదస్సు" లో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పాల్గొన్నారు.రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ ముంగర సంజీవ్ కుమార్ ప్రత్యేక అభినందనలు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం అక్కడి సభలో మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వమే ఉండాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని, టిడిపి మాయ మాటలను నమ్మే పరిస్థితి లేదని చెబుతూ, వైసీపీ కార్యకర్తలు, నాయకులు మరియు ప్రజల మద్దతుతో తాము 50 వేల మెజారిటీతో గెలవబోతున్నామని ప్రకటించారు. పైడిచింతపాడులో ఆప్యాయంగా ప్రజలతో మాట్లాడుతూ పాదయాత్ర నిర్వహిస్తూ, అక్కడ గ్రామ సచివాలయం భవనాన్ని మరియు మనబడి నాడు - నేడు కింద 13.36 లక్షలు మరియు 17.99 లక్షలతో పూర్తి చేసిన పనులను ప్రారంభించారు. అలాగే అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను, విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. పైడిచింతపాడులో పాదయాత్రను ముగించి అక్కడి నుండి ఎమ్మెల్యే జనకోలాహలంతో ప్రత్తికోళ్లలంకను చేరగా గ్రామస్తులు ఘన స్వాగతం తెలిపారు. అక్కడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గారు సమీపంలోని చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు అలాగే శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే అక్కడ పాదయాత్రను కొనసాగిస్తూ, బీసీ కాలనీలో 15 లక్షలు మరియు ఎస్సీ కాలనీలో 18 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం "పల్లె నిద్ర" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తనకు బస ఏర్పాటు చేసిన గృహానికి చేరి అక్కడ ప్రజల నుండి వినతులు స్వీకరించి, రెండో విడత మొదటి రోజు ప్రజా ఆశీర్వాద యాత్రను ముగించారు.

# మల్లాపూర్‌లో ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ప్రజాపాలన నిరంతర ప్రక్రియ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అనేది నిరంతర ప్రక్రియ అని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలనలో భాగంగా ప్రజల కు అవసరమైన విషయాలపై దరఖాస్తులను స్వీకరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్టుగా చెప్పారు.గురువారం మల్లాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల లో ప్రజా పాలన కేంద్రాన్ని పరమేశ్వర్ రెడ్డి సందర్శించారు. ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం కింద ఆరు గ్యారెంటీల తీసుకుంటున్న దరఖాస్తుల తీరును పరిశీలించారు. ప్రజల నుంచి ఏ విధమైన దరఖాస్తు వచ్చిన స్వీకరించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అధికారులకు సూచించారు.ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రతి కేంద్రంలోనూ సరిపడ దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వారంలోనే ఇచ్చిన హామీలను రెండింటిని అమలుపరిచారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీలు అమలుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ, సంక్షేమం లభించలేదన్నారు. ఈ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.ఉమేష్ గౌడ్ , సుదర్శన్ , దంతూరి బాలరాజ్ గ,దంతు రాజు ,బెల్లం శీను ,నెమలి అనిల్ ,కాప్రా సాయి , వర్మ , జుమ్లా బేగం , ముజీబు , మున్ని బేగం, పర్వతాలు , రాజేష్ ,నిర్మలమ్మ ,సతీష్ ,మల్లు ,జోష్ ,శ్రీకాంత్ రెడ్డి ,ఉపేందర్ ,ధనుంజయ్ రెడ్డి ,గట్టయ్య , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పైసా ఖర్చు లేకుండా ప్రజా పాలన దరఖాస్తు

**- అన్ని పథకాలకు ఒకటే దరఖాస్తు - మున్సిపాల్ చైర్‌పర్సన్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**తెలంగాణ వీణ/శంషాబాద్:** రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మున్సిపాలిటీ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నాయకులు అధికారులు ప్రజల వద్దకే వచ్చి దరఖాస్తుఫ్లోర్ను పైసా ఖర్చు లేకుండా స్వీకరించడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.గురువారం నాడు శంషాబాద్ మున్సిపల్ పరిధి పాలు వార్డ్ లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను అందించడం జరుగుతుందన్నారు. ఒక్కటే దరఖాస్తుతో అన్ని గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రేషన్ కార్డుల కోసం తెల్ల కాగితంపై దరఖాస్తులు రాసి ఇవ్వాలని అన్నారు. ముందుగా అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించిన పిదప మిగతా పథకాలను అమలు పరచడం జరుగుతుందని అన్నారు. తనకు ప్రజలు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి అన్ని విధాలుగా కాలనీలో ఉన్న సమస్యలను తీరుస్తానని తెలిపారు. అన్ని పథకాలను ఇంటింటికి అందించే పూర్తి బాధ్యత తనదేనని, వచ్చే ఐదు సంవత్సరాలలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి గ్యారంటీ పథకాలతో పాటు రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో అవసరం మేరకు అభివృద్ధి పనులు ప్రజా పాలన చేపట్టడం జరుగుతుందని అన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్.సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీలు అందే విధంగా ఒకే ఒక దరఖాస్తును సులువు గా రూపొందించడం జరిగిందన్నారు. దరఖాస్తులో తప్పులు దొరలకుండా నింపాలని సూచించారు. కలగకుండా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.

# ఎమ్మెల్యే పల్లే నిద్ర... ప్రజల్లో మంచి ఆదరణ

**- వినూత్నంగా ఎమ్మెల్యే కొఠారు పాదయాత్ర**





**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం చేస్తూన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేంచె దిశగా కృషి చేస్తూ.. మరింత గా ప్రజలను ఆకర్షిస్తూ వినూత్న రీతి లో దెందులూరు నియోజక వర్గ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి గ్రామాల్లో పల్లే నిద్ర చేస్తున్నారు.పగలంతా పాద యాత్ర చేసి ప్రజలతో మమేకమై వారి దీవెనలందుకుంటు ప్రజల సమస్య గురించి చర్చించి సమస్యపై సత్వర పరిష్కార చర్యలు చేస్తూన్నారు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి.రాత్రి పవేళ కాగానే అదే గ్రామం లో సాదారణ వ్యక్తి లా చిన్న ఇంటి లో నిద్ర చేస్తున్నారు ఎమ్మెల్యే కొఠారు .ప్రపంచ ప్రఖ్యాత చెందిన కొల్లేటి సరస్సు తీర ప్రాంతంలో ఉండే గ్రామాలైన లంక గ్రామాల్లో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పాద యాత్ర చేస్తున్నారు. చిన్నారులను మహిళలను యువకులను పలకరిస్తూ గ్రామంలోని ప్రతి వీధులలో సంచరిస్తూ అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అంటూ ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుంటున్నారు కొల్లేటి లంక గ్రామాలైన ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఏ విధమైన అవసరతలు కావాలి అంటూ ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అన్ని చర్యలను వెంటనే చేపట్టే కార్యక్రమాలను చేస్తున్నడంతో ప్రజలలో మరింత సంతోషం కలిగింది రోడ్లు డ్రైనేజీలు తాగునీటి సౌకర్యం ఇతరత్రా సదుపాయాలను వెంటనే చేసే విధంగా చర్యలు చేపట్టారు విద్య వైద్యం ఆరోగ్యం సాంఘిక సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు ఎంతవరకు అందాయా అంటూ అడిగి తెలుసుకుంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నారు ఎమ్మెల్యేకు ప్రజలలో విశేషమైన ఆదరణ లభించింది గ్రామ గ్రామాన ప్రజలు ముందుకు వచ్చి నీరాజనాలు స్వాగత సుమాంజలి పలుకుతున్నారు మహిళలు కుంకుమ అర్చనలు చేసి దీపాలతో స్వాగతాలు తెలియజేస్తున్నారు యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఎమ్మెల్యే కొనసాగిస్తున్న పాదయాత్రలో మరింత ముందుకు కొనసాగుతున్నారు పగలంతా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా చేపట్టడం ప్రజలకు ఎంతో మేలు కలిగించే విధంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించి తెలియజేశారు ప్రభుత్వం అందిస్తున్న మూడు వేల రూపాయల పెన్షన్ అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు రాత్రి కాగానే పత్తి కోడలు అక్క గ్రామంలో నిరుపేద ఇంటిలో నిద్ర చేశారు తిరిగి తెల్లవారు కాగానే మరల పాదయాత్రను కొనసాగిస్తున్నారు ఎమ్మెల్యే కొట్టారు అబ్బయ్య చౌదరి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత గా తీసుకెళ్లి అవగాహనతో పెంపొందించే దిశగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పాదయాత్ర పల్లెనిద్ర వంటి వినూత్న మైనటువంటి కార్యక్రమాలు చేసి ప్రజల నుంచి ఎనలేని ఆదరణను పొందుతున్నారు ఎమ్మెల్యే కొట్టారు ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పాదయాత్రలో పాల్గొంటున్నారు ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ స్థాయి అధికారులు మండల జిల్లా స్థాయి అధికారులు పాదయాత్ర లో ఉండి ప్రజలకు అవసరమైన పనులను వెంటనే చేస్తూ ఈ యొక్క యాత్రను కొనసాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**తెలంగాణవీణ/కీసర:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా నాగారం పరిధిలోని పలు వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలన సభల్లో చైర్మన్ పాల్గొన్నారు. ప్రజా పాలన దరఖాస్తు ఈ నెల 6వ తేదీ వరకు అన్ని వార్డులో అందుబాటులో ఉంటాయన్నారు. అర్హులైన దరఖాస్తుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కుమార్, చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ , కౌన్సిలర్లు బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ సభ్యుడు ఆదం షఫీక్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఓయూలో కెటీఆర్ చిత్రపటం దహనం




**తెలంగాణ వీణ/ఓయూ:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మేనిఫెస్టో ఒక 420 అని మాజీ మంత్రి కెటీఆర్ కించపరచడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో కెటీఆర్ చిత్ర పటాన్ని దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా దేనగాని దయాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూప్పై రోజులు కూడా గడవకముందే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వలపై విషం చిమ్మడం ఎంతవరకు సమంజస మని తీ సంగా ముండిపడ్డారు. తెలంగాణ ప్రజలు పదేళ్ల పాటు కెసిఆర్కు అధికారాన్ని అప్పగిస్తే తెలంగాణ సంవేదను కెసిఆర్ కుటుంబం పూర్తిగా దోచుకుందని ఆరోపించారు. కెటీఆర్ తన వైఖరీ మార్చుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లాలని కుట్రలు పన్నితే తెలంగాణ ప్రజలు తగిన గుణపారం చెబుతారని మాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈయూల ఓయూ ప్రెసిడెంట్ మెద శ్రీసు, మహేష్ గౌడ్, విజయ్ మేమన్, వీరేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న మంత్రి కొండ సురేఖ

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ జిల్లాలోని సంగెం మండలం మొండ్రై ప్రాంతానికి చెందిన జీ సుమలత గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు లక్షలలో వైద్యం చేసుకోలేక పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని కలిశారుమంత్రి సురేఖ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి సమస్య తీవ్రతను తెలియజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,50,000 రూపాయలను మంజూరు చేయించి సంబంధిత పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల వైద్యానికి మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక స్థోమత కారణంగా ఎవరు దిగులుపడవద్దు వారికి మన ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అండగా వున్నారు అని అన్నారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందాన్నారు ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచిన ఘనత మన ప్రభుత్వం కు దక్కుతుంది అని మంత్రి అన్నారు.



## 17న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహములను పూలమాలలతో అలంకరించి భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ నిర్వహణ...

- జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్...

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహము ఈనెల 19వ తేదిన విజయవాడ నందు ప్రారంభోత్సవం చేయు సందర్భముగా జనవరి 9 నుంచి 18వ తేదీ వరకు జిల్లా స్థాయిలో జన బాగీదారి కార్యక్రమమును నిర్వహించవలసినదిగా ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారని జిల్లా పంచాయితీ అధికారి టి. శ్రీనివాస్ విశ్వనాథ్ తెలిపారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో జన భాగీదారి కార్యక్రమములను నిర్వహించుటకు గామ జిల్లా స్థాయి అధికారులను బాధ్యులుగా నియమిస్తూ ఏలూరు జిల్లా కల్లెక్టరు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారన్నారు. ఆ ఉత్తర్వుల అనుసరించి గ్రామ పంచాయితీలలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహములను శుభ్రపర్చుట , అవసరమైనచో మైనర్ రిపేర్లు, పెయింటింగ్ పనులను ఈనెల 11వ తేదీ నాటికి పూర్తి చేయించి ఈనెల 17వ తేదిన ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహములను పూలమాలతో అలంకరించుట మరియు వారి చేత భారత రాజ్యంగా ప్రవేశిక ప్రతిజ్ఞ చేయవలసినదిగా డిపిఓను ఆదేశించడం జరిగింది. కావున జిల్లా నందలి గ్రామ పంచాయితీ కార్యదర్శులు అందరు వారి గ్రామ పంచయితే పరిధిలో గల అన్నీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహములను మరియు విగ్రహము చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రాంతమును శుభ్రపర్చవలసినదిగాను అవసరమైనచో నియమ నిబందలను అనుసరించి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహములకు మైనర్ రిపేర్లు చేయించి, పెయింటింగ్ లు ఈనెల 6వ తేదీ నాటికి పూర్తి చేయించవలసినదిగా అందులకు గు ఖర్చు గ్రామ పంచాయితీ సాధారణ నిధుల నుండి వినియోగించ వలసినదిగా డిపిఓ తెలిపారు. 17న గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆద్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహములను పులమాలలతో అలంకరించి వారి చేత భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయి అందరు గ్రామ పంచాయితీ కార్యద ర్శులను డిపిఓ విశ్వనాథ్ శ్రీనివాస్ ఆదేశించారు. గ్రామ పంచాయితీ లో గల అన్నీ అంబేద్కర్ విగ్రహము నాటి ఫోటోగ్రాఫ్ మరియు శుభ్రపర్చిన, రిపేర్లు చేయించి పెయింటింగ్ వేయించిన తదుపరి ఫొటోగ్రాఫ్ తీసి వాడు- నేడు ఫోటోలు పిడిఎఫ్ చేసి మండలముల వారీగా బుక్ లెట్స్ రూపంలో జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయానికి ఈనెల 9వ తేదీకల్లా పంపవలసిందిగా ఈఓపి ఆర్ ఆర్డిలను డిపివో ఆదేశించారు. పర్యవేక్షించి డివిజన్ వారి బుక్ లెట్స్ డిపిఓ కార్యాలయమునకు పంపవలసినదిగా జిల్లా నందలి డివిజనల్ పంచాయితీ అధికారులను ఆయన కోరారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు..





**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి చెప్పారు. గురువారం దృష్టి లోపం గల వారికి ప్రత్యేక లిపి ప్రదాత సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి సందర్భంగా స్థానిక గిరిజన్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ వైకల్యాన్ని జయించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించిన మహనీయుడని కొనియాడారు. దివ్యాంగులైన వారు సమాజంలో అందరితో సమానులేనని పేర్కొన్నారు.ఏలూరు జిల్లాలో 34 వేల 276 మంది దివ్యాంగులు ప్రతినెలా రూ. 10.28 కోట్లు పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. తొలుత లూయిస్ బ్రెయిలీ చింత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని దృష్టి లోపం కలిగిన సుమారు 250 మంది దివ్యాంగులు దాదాపు 250 మంది ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దృష్టి లోపం కలిగిన దివ్యాంగులచే కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన దృష్టి లోపం కలిగిన దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి , జిల్లా రెవెన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు చేతుల మీదగా ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్బంగా 15 మంది దృష్టి లోపం కలిగిన దివ్యాంగులకు వారి సేవలకు గుర్తింపుగా వారిని సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆర్.మణీ, దివ్యాంగుల సంక్షేమ అసోసియేషన్ తరపున జి.డి.వి.ఎస్. వీరభద్ర రావు, గడియన్ కుందేటి జయరాజ్ తదితర సంఘాల వారు , స్వచ్ఛంద సేవా సంస్థల తరపున శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్, పరివర్తన్ స్కూల్ మరియు హెన్రీ డొమినిక్, జి.కరుణోదయ స్కూల్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి మృతి...



**తెలంగాణ వీణ/ఓయూ:** నగరంలోని హబ్సిగూడలో విషాదం చోటు చేసుకుంది. సంవత్సరం ఏడునెలల చిన్నారి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సు చక్రాల కిందవడి ప్రాణాలు కోల్పోయింది. తండ్రి చూస్తుండగానే కూతురు బస్సు కిందపడి మృతి చెందడంతో ఆ తండ్రి కన్నీరు మున్నీరుగా విలపించాడు. ఈ సంఘటనతో ద్వార స్థానికంగా విషాదచాయలు అలుముకున్నాయి. ఉస్మానియూ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన ఇన్స్ పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం. కుమారుడిని స్కూల్ బస్సు ఎక్కించే సమయంలో తండ్రితో పాటు చిన్నారి జ్వాలన కూడా బస్సు వద్దకు వెళ్లింది. అయితే అదే సమయంలో బస్సు డ్రైవర్ వాహనం తీయగా బస్సు కింద పావ వడి ప్రమాదవశాత్తు మృతి చెందింది. హబ్సిగూడలోని రవీంద్రనగర్ కాలనీలో మిథున్ అనే వ్యక్తి నివాసముంటున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలతో ఉంటున్నాడు. కుమారుడు స్థానికంగా ఉండే జాన్సన్ స్కూల్లో చదువుతున్నాడు. రెండో యాతురు జల్లానా సంవత్సరం ఏడు నెలల వయసు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం ఇంటి సమీపంలోకి వచ్చిన స్కూల్ బస్సులో ఎక్కించేందుకు తండ్రి బాబును తీసుకొని వచ్చి డ్రైవర్తో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో అమ్మమ్మతో ఉన్న పావ జమ్లానా ఆకస్మాత్తుగా తండ్రి వద్దకు వరుగెత్తుతూ వచ్చింది. దే సమయంలో బస్సు డ్రైవర్ గమనించకుండా ముందుకు నడిపించాడు. దాంతో పాప స్కూల్ బస్సు టైర్ల కింద పడిపోయి అక్కడే ప్రాణాలు కోల్పోయింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే పావచనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని గాంధీ అనుపత్రికి తరలించారు.

## కాలేజీలో ప్రేమ పాఠాలు..!?

- బోధనపై సిబ్బంది అశ్రద్ధ - క్వాలిటీ లేని టీచింగ్ స్టాప్
- పర్యవేక్షణ శూన్యం - కనిపించని క్రీడామైదానం





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** ఈ కాలేజీ తీరుపై అనేక ఆరోపణలు విమర్శలు ఉన్నాయి.. గతంలోనూ అదే పద్ధతి.. ఇప్పుడు అదే తీరు.. దీంతో మార్పు కొత్త ఒరవడి లేకపోవడం పట్ల విమర్శలకు నిలయంగా మారిందనే ప్రచారంతో పాటుగా చర్చ నియాంశంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని ఓ కాలేజీలో జరుగుతున్న తంతుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ కాలేజీలో విద్యాబోధనకు బదులు "ప్రేమ పాఠాల" బోధన జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల ఈ కాలేజీలో చదివే విద్యార్థిని విద్యార్థి ప్రేమలో పడి పెళ్లి కూడా చేసుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ విషయం ఆలస్యంగా బయటకు పొక్కి ప్రచారం జరగడం గమనార్హం.అంతేకాకుండా ఈ కాలేజీలో చదివే కొందరు విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు కూడా ప్రచారం లేకపోలేదు. కాలేజీ యాజమాన్యం సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లనే చెడు అలవాట్లకు బానిసవుతున్నారనే ఆరోపణలు విమర్శలు ఉండడం గమనించాల్సిన విషయం. ఈ కాలేజీలో ఉండే బోధన సిబ్బందిలో కొందరు విద్యార్థులకు బోధన చేసే విషయంలో అశ్రద్ధ చూపుతున్నట్లుగా కూడా ఆరోపణలు ఉండడం విచారకరమని పలువురు విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వాలిటీ లేని టీచింగ్ స్టాఫ్ తో బోధన చేయిస్తున్నారనే ప్రచారం సైతం ఉంది. కాలేజీకి ప్లే గ్రౌండ్ లేని కారణంగా విద్యార్థిని విద్యార్థులు క్రీడలకు నోచుకోవడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ కాలేజీలో ఎంతమంది స్టాప్ ఉన్నారు..? వారి వివరాలు సమాచార బోర్డుపై లేకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్న పరిస్థితి ఉంది. ఏది ఏమైనప్పటికీ ఈ కాలేజీ వివాదాలకు నిలయంగా నిలిచిందని కొందరు మాజీ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపణలు చేయడం గమనించాల్సిన విషయం.

## ఓయూ లేడీస్ హాస్టల్ డైరెక్టర్ను తొలగించాలని డిమాండ్

- ఓయూ లేడీస్ హాస్టల్ ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యార్థినిల నిరసన




**తెలంగాణ వీణ/ఓయూ:** విద్యార్థులకు అందుబాటులో ఉండని ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్సల్ డైరెక్టర్ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఓయూ విద్యార్థి నాయకులు లత విశ్వజిన్, పద్మ , ఎస్ఎస్ఐ, ఆధ్వర్యంలో విద్యార్థినిలు గురువారం ఓయూ బేడీస్ హాస్టల్ ముందు. ప్రదాన రహాదారిపై బైతాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నాయకులు లత విశ్వజిన్ మాట్లాడుతూ గత నెల రోజులుగా లేడీ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా నలుగురు విద్యార్థినిలు అనారోగ్యానికి గురయ్యారని తీవ్రంగా మండిపడ్డారు. లేడీస్ హాస్టల్ పరిసర ప్రాంతాల్లో భద్రత లేకపోవడం వలన బయటి వ్యక్తులు గోడ దూకి హాస్టల్లోకి తోరబడుతున్నారని తెలిపారు. హానల్లో సమస్యలపై పలుమార్లు విద్యార్థి సంఘాల నాయకులు లేడీస్ హాస్నల్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా స్పందించకపోవడం శోచనియమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఓయూ అదికారులు వృందించి లేడీస్ హాస్టలో పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీని పెంచడంతో పాటు, ముళ్ల కంచెలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిదంగా హాస్టల్లో పరిశుభ్రమైన మంచినీరు, నాణ్యమైన భోజనాన్ని అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ విద్యార్థి నాయకులు శ్రీకాంత్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు డిమాండ్ చేశారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడాను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** పరకాల రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగారం సర్పంచ్ కట్కూరి స్రవంతి - దేవేందర్ రెడ్డి కుమారుడు పుట్టిన రోజు సందర్భంగా ఈ క్రీడాను ఏర్పాటు చేరారు.హన్మకొండ జిల్లా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కుమారుడు యశ్వంత్ సాయి రెడ్డి (వైఎస్సార్) పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ సెంటర్ చింతల్ గ్రౌండ్ లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకురాలు కూరాకుల భారతి అంతర్జాతీయ క్రీడాకారిణి అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోలాహలం మధ్య నాగారం గ్రామ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దంపతుల కుమారుడు యశ్వంత్ సాయి రెడ్డి (వైఎస్సార్)పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకురాలు కూరాకుల భారతి అంతర్జాతీయ క్రీడాకారిణి డిసిసి చేనేత సెల్ హన్మకొండ జిల్లా చైర్మన్ దాసరి బిక్షపతి గీసుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ గాదె శంకరయ్య ,పరకాల కౌన్సిలర్ పంచగిరి జయమ్మ వెల్లంపల్లి మాజీ సర్పంచ్ నలుబాల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి రవి మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారయాణ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు ఎస్సీ సెల్ నాయకులు బొమ్మకంటి చంద్రమౌళి వరికోల్ మధుకర్ నాగారం గ్రామ ఉప సర్పంచ్ కోసరి రాజు, మల్లక్కపేట గ్రామ కమిటీ అధ్యక్షులు మామునూరు రాజు పైడిపల్లి గ్రామం బండి కుమార్ సీనియర్ నాయకులు గుండెల్లి సదన్ కుమార్,బొచ్చు మోహన్,పసుల శ్రీనివాస్ గోవిందు ప్రకాష్ కొండా యువజన సంఘం నాయకులు మాచబోయిన అజయ్ యాదవ్ తదితరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్

## ధర్మపురి కాలనీ సాయిబాబా మందిరము క్యాలెండర్ ఆవిష్కరణ



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం చిలుకనగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ షిరిడి సాయిబాబా ఆలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి డివిజన్ కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చేతుల మీదుగా క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కార్పొరేటర్లు శాంతి సైజన్ శేఖర్, ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తాదూరి శ్రీనివాస్ రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, గంధం జోష్ణ నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, ఎద్దుల కొండలరెడ్డి కోక్కొండ జగన్ పిట్టల నరేష్, అన్య బాలకృష్ణ, గడ్డం పాపిరెడ్డి,టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మహిళా నాయకురాలు మైనారిటీ నాయకులు ధర్మపురి కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సాయిబాబా టెంపుల్ అసోసియేషన్ సభ్యులు మధుకర్ రెడ్డి, వేణుగోపాల్ మాణిక్ ప్రభు, భాస్కర్ రెడ్డి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ,శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాథమిక కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలు సన్మాన సభలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని ఆశా వర్కర్ల ఉద్దేశించి ప్రసంగించారు వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సౌందర్య లత సూపర్వైజర్స్ భోగ ప్రకాష్ గౌంగడయ్య, కరుణాదేవి, యాదమ్మ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నగర్ సమస్యలను ఉప్పల్ ఎమ్మెల్యేకు వివరించిన బిఆర్ఎస్ నాయకులు ఇలిటం నరసింహారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ కేసీఆర్ నగర్ లో ఉన్నటువంటి రోడ్లు డ్రైనేజీల సమస్యల ను వివరించి చాలా ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడం జరిగింది, ఇట్టి విషయంపై ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి స్పందించి. కొద్ది రోజుల ల్లో అఫీషియల్ మీటింగ్ పెట్టి పరిష్కార దిశగా త్వరలో పనులు ప్రారంభించి సమస్యలను పూర్తి చేద్దామని అన్నారు, కెసిఆర్ నగర్ లో నివసిస్తున్న యాదగిరి భార్యకు సీఎం రిలీఫ్ ఫండ్ గురించి మాట్లాడడం జరిగింది, ఎమ్మెల్యే స్పందించి సీఎం ఫండ్, కాలనీ సమస్యలు త్వరలోనే సమస్యలను పరిష్కారం చేద్దాం అన్నారు, కేసీఆర్ నగర్ వాసులు, ఇల్లిటం నరసింహారెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి మూడునెలలకోసారి పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటుచేయాలని వినతి



**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** మహానగర పాలక సంస్థ పాలక మండలి సమావేశాన్ని ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనల్ రోస్ ను గురువారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రాపర్టీ టాక్స్ లు చెల్లించకుండా ఎగ్గోడుతున్న బడా పారిశ్రామికవేత్తలు, సినిమాహాల్స్ పైన



చర్యలు తీసుకోవాలని ఫైర్ సేఫ్టీ నామ్స్ పరిశీలించి, సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని, ప్రాపర్టీ టాక్స్ ఎగ్గొడుతున్న బడా వ్యాపారావేత్తలు, సినిమా హాల్స్ పైన చెర్యలు తీరుకోవాలని వాటి ఫైర్ సేఫ్టీ నార్మ్స్ పరిశీలించాలని, డివిజన్ లవారిగా నిలిపిపోయిన అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడుతున్న కల్తీ ఆహార పదార్ధలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనధికారిక పార్కింగ్ ల పేరుతొ సినిమా హాల్స్, షాపింగ్ మాల్స్ చేస్తోన్న దొపిడీని అరికట్టాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, మూసారాంబాగ్ కార్పొరేటర్ మహేందర్,సరూర్ నగర్ కార్పొరేటర్ శ్రీవాణి కోరారు.

## మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణవీణ/ఉప్పల్:** మైనార్టీల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ బద్రుద్దీన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు కృషిచేసిన మైనార్టీలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని వారి సంక్షేమానికి శయాశక్తిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కార పనిచేస్తానని ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసమే తను ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన మైనార్టీ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ మొదటి అంతస్తు వార్డు కార్యాలయం ప్రారంభోత్సవం



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయ మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉదయాన వార్డు కార్యాలయంలో డివిజన్ నాయకులతో కలిసి సత్యనారాయణ స్వామి వ్రతం చేయించడం జరిగింది.అనంతరం ముఖ్య అతిథులు మేయర్ గద్వాల విజయలక్ష్మి శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి వార్డు కార్యాలయం ప్రారంభించడం జరిగింది.కార్యక్రమంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు శాంతి సైజన్ శేఖర్, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు తాదురి శ్రీనివాస్, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య గంధం జోష్ణ నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, ఎడుల కొండల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ , సీనియర్ నాయకులు పిట్టల నరేష్ , వీబీ నరసింహ, అన్య బాలకృష్ణ డివిజన్ ముఖ్య నాయకులు ,మహిళా నాయకురాలు , పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, మైనారిటీ నాయకులు, అందరూ కలిసి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం..



**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం.. 9 సంవత్సరాలు నుండి అబద్ధాలు మాట్లాడి మూసి నదిలాగా మారిపోయిన కేటీఆర్ నోటికి ఉస్మానియా యూనివర్సిటీలో చెప్పుల దండ వేసి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఏదైతే తొమ్మిది సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిరుద్యోగులను మోసం చేసి పదవులు అనుభవించి అక్రమంగా అవినీతితో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న కెసిఆర్ కుటుంబం అని తెలంగాణ ప్రజలకు తెలుసు. కేటీఆర్ నిన్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను 420 అని సంబోధించడం చాలా సిగ్గుచేటు దౌర్భాగ్యం,ఇదే ధోరణి కొనసాగిస్తే రాబోయే రోజుల్లో భౌతిక దాడులకు కూడా వెనకాడమని హెచ్చరిస్తాము. అంతే కాకుండా నీకు దమ్ము ధైర్యం ఉంటే ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి ఇదే మాట చెప్పాలని సవాల్ విసురుతున్నాం.తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి గడిల పాలనను కొనసాగించిన కెసిఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించిన వారి వైఖరిలో మార్పు రాకపోవడం సిగ్గు రావాలి కేటీఆర్, రేపటి నుంచి నీకు దమ్ము ధైర్యం ఉంటే నీ ఫామ్ హౌస్ మీ అయ్యా ఆస్తులు నీ ఆస్తులు మీ చెల్లె ఆస్తులు మీ బావ హరీష్ రావు ఆస్తుల పైన శ్వేత పత్రం విడుదల చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులైన మేము తెలియజేస్తున్నాం అంతేకాకుండా తాగిన మైకంలో మీ అయ్యా ఇచ్చిన అబద్ధం హామీలను చూసి మిమ్మల్ని ఏ విధంగా బుద్ధి చెప్పారో దాన్ని తట్టుకోలేక నువ్వు మీ బావ హరీష్ రావు ఇద్దరు కలిసి మీ అయ్యాను కొట్టినట్టు అనుకుంటున్నారా? తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో అంటే తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల భగవద్గీత, బైబిల్, కురాన్,లాంటి మేనిఫెస్టోను 420 అని చెప్పడం మీ కుటుంబాని కే సిగ్గుచేటు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి వెంటనే క్షమాపణ చెప్పి సోనియా గాంధీ పాదాలను ముట్టుకొని క్షమాపణ కోరాలని డిమాండ్ చేస్తాన్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్వర్త్య భీంరావ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాము నాయక్, కొర్ర రవి,మెదక్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ నాయక్,బాల సుబ్రహ్మణ్యం, నరేష్, లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: సుమేష్...



**తెలంగాణ వీణ/దమ్మాయిగూడ:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ యూత్ కాంగ్రెస్ ప్రెజిడెంట్ సుమేష్ పేర్కొన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా దమ్మాయిగూడ పరిధిలోని 11 వార్డు లో నిర్వహించిన ప్రజా పాలన సభలో పాల్గొన్నారు. ప్రజా పాలన దరఖాస్తు ఈ నెల 6వ తేదీ వరకు అన్ని వార్డులో అందుబాటులో ఉంటాయన్నారు. అర్హులైన దరఖాస్తుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మారుతీ నగర్ మాజీ ప్రజిడెంట్ ప్రసాద్,కిషోర్,అశోక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాజిగిరి జిల్లా కోర్టు శంకుస్థాపన





**తెలంగాణ వీణ/కాప్రా:** మల్కాజిగిరి జిల్లా కోర్టు శంకుస్థాపన కార్యక్రమం గురువారం మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూధన్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రఘునాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజ, ఫస్ట్ జూనియర్ జడ్జి అరుణ్ తేజ్, తర్డ్ జూనియర్ సీనియర్ జడ్జి చిరాగ్ మెహతా మరియు డైట్ కాలేజ్ భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామచంద్రా రెడ్డి, జెనరల్ సెక్రెటరీ రాజు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కిరిట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఐదు ఎకరాల స్థలంలో 90 కోట్ల వ్యయంతో 2 లక్షల 62 చదరపు అడుగుల కోర్టు కాంప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టినట్లు బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రామచంద్రా రెడ్డి మీడియాకు తెలియజేశారు. 18 నెలల సమయంలో ఈ బిల్డింగ్ పనులు పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

## అండర్ పాస్ బ్రిడ్జిల స్థలాలను నేషనల్ హైవే అధికారితో పరిశీలన



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ప్రజలకు,ట్రాఫిక్ సమస్యలకు ఇబ్బంది కలవకుండా కొన్ని మార్పులు ఉమ్మడి ఘట్కేసర్ మండలంలోని అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం స్థలాలను నేషనల్ హైవే ఆర్ ఓ రజాక్ పిడి సుజాత తో కలిసి బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నోజిగూడా ఎన్టీపీసీ, శివరెడ్డి గుడా చౌరస్తా, ఘట్కేసర్ గట్టు మైసమ్మ రోడ్డు,అంకుషాపూర్, ఔషపూర్ అండర్ పాస్ బ్రిడ్జ్ ల నిర్మాణ స్థలాలు, వర్షానికి పాడైన సర్వీస్ రోడ్డులో పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా కొన్ని మార్పులు చేశామని అండర్ పాస్ బ్రిడ్జ్ ల పనులను తొందరగా ప్రారంభిస్తున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, ఔషపూర్ గ్రామ సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, వెంకటేష్ గౌడ్, పద్మారావు, నేషనల్ హైవే డిప్యూటీ మేనేజర్ నవ కాంత్, నేషనల్ హైవే ప్రాజెక్ట్ మేనేజర్ తేజ నిధి, టి ఎల్ శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్ చుక్కల రామచందర్, నాయకులు మచ్చేందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, శివ నాయక్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ/ఉప్పల్:** గురువారం కంచర్ల సోమిరెడ్డి హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి అద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం శాఖ హైదరాబాద్ జిల్లా శాఖ బడిచౌడి శాఖ వారు హాజరై ఉప్పల్ ఆదర్శ నగర్ నందు టి ఎస్ జి ఆర్ ఈ ఏ సంఘం యొక్క డైరీలు మరియు క్యాలెండర్లు ఆవిష్కరించారు. ముఖ్య అతిథి గా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయ లక్ష్మి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసినారు . ఈ కార్యక్రమంలో టి ఎస్ జి ఆర్ ఈ ఏ ప్రెసిడెంట్ ఠాకూర్ ఇందర్ సింగ్ , హైదరాబాద్ జిల్లా శాఖ, పి .రాంచందర్ రెడ్డి ,శాఖ కోశాదికారి,వి.వర ప్రసాద్ కార్యదర్శి, టి.రాఘవేందర్ రెడ్డి ప్రదాన కార్యదర్శి హైదరాబాద్ శాఖ,ఆర్.మాధవ రెడ్డి ఎం.మల్లా రేడ్డి,ఈ . భూపాల్ రెడ్డి ,ఆర్ బుచ్చి రెడ్డి, టి భరత్ సింగ్ పాల్గొన్నారు.



## ప్రజా పాలన కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు




**తెలంగాణ వీణ/బాచుపల్లి:** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 2వ వార్డ్ ప్రగతి నగర్ గణేష్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదేనన్నారు. కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,చిట్ల దివాకర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శిలాఫలక మొదటి వార్షికోత్సవం నిర్వహించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు




**తెలంగాణ వీణ/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ అధినేత డా. విశారదన్ మహరాజ్ చేసినటువంటి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర గత సంవత్సరం 2023 జనవరి4వ తేదీన మేడారం కేంద్రానికి చేరుకున్న సందర్భంగా పాదయాత్రకి గుర్తుగా మేడారం ప్రాంతంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం నీ డా.విశారదన్ మహరాజ్ ఆవిష్కరించి నేటికీ 04-01-2024 ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా శిలాఫలక మొదటి వార్షికోత్సవం చేయడం జరిగింది. పూలదండలు వేసి పువ్వులు సమర్పించి పాదయాత్రను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సురేష్ మహారాజ్, కరుణాకర్మహారాజ్, మల్యాల మనోహర్ , గణపతి మహారాజ్, సాగర్ మహారాజ్ , తరుణ్ మహారాజ్ , శరన్ మహారాజ్, తరుణ్ మహారాజ్, నరేందర్ మహారాజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ



**తెలంగాణ వీణ/ములుగు:** వాజేడు మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను చంద్రుపట్ల గ్రామపంచాయతీ ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల ఇంచార్జి డిసిఓ సర్ధార్ సింగ్ ఆధ్వర్యంలో దరఖాస్తులను గురువారం స్వీకరించరు. అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులు 330, రేషన్ కార్డు కొరకు దరఖాస్తులు 41 దరఖాస్తులు ప్రజలనుండి స్వీకరించరు.గ్రామపంచాయతీలో ప్రజలందరూ హాజరై దరఖాస్తుల కార్యక్రమన్ని ప్రశాంతంగా విజయవంతం చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్ప సమ్మక్క,గ్రామపంచాయతీ సెక్రటరీ రవీందర్,రెవిన్యూ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,పోలీస్ లు,వైద్య సిబ్బంది,ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### వివి వినాయకుని కలిసిన కాపు సంఘ అధ్యక్షులు

**తెలంగాణ వీణ/తూర్పుగోదావరి జిల్లా:** చాగోలు గ్రామంలో ప్రముఖ డైరెక్టర్ వి.వి.వినాయక్ చాగల్లు స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు తోట రామకృష్ణ,వైఎస్సార్సీపీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, ప్రెసిడెంట్ వెంకటరావు,కాపు సంఘం అధ్యక్షుడు నామ ప్రకాశం,గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకట స్వామి,యండ పల్లి లక్ష్మణ్ ఉన్నారు.



### ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో

## రూ. 87000లు ఆర్థిక సహాయం



**తెలంగాణ వీణ/ములుగు:** ఏటూరునాగారం గ్రామంకు చెందిన ఎండీ గఫ్ఫార్ హోండా షో రూమ్ లో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అతని ఆరోగ్యం బాగా లేక హాస్పిటల్ వెళ్లగా అక్కడి వైద్యులు మెదడులో రక్తం గడ్డ కట్టింది అని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. తన దగ్గర వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబంది పడుతున్న విషయం ను బ్లడ్ డోనర్స్ కు తెలియ చేయగా, బ్లడ్ డోనర్స్ దాతల ద్వారా 87,000/- సేకరించి వారి కుటుంబం కి అందించట జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గ వచ్చిన ఎండీ తజోద్దీన్, కునూర్ మహేష్, ఎండీ ఖాజా పాషా వారికీ 87,000/- రూపాయల చెక్ అందించి, గఫ్ఫార్ కుటుంబం కు దైర్యం చెప్పి అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, బండపల్లి సంతోష్, మెరుగు రఘు, శ్రీరామ్ సురేష్, దామెర ప్రశాంత్, యాఖుబ్ పాషా,దొడ్డి సాంబయ్య పాల్గొన్నారు.

## ఏజెన్సీ నేతకానిలకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలి

**- ఏజెన్సీ నేతకాని సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం శ్రావణ్ కుమార్**



**తెలంగాణ వీణ/ములుగు ప్రతినిధి:** ఏజెన్సీలో మాకు ఎప్పుడు హక్కులు కల్పిస్తారో రాజకీయ పార్టీలు సమాధానం చెప్పాలనీ ఏజెన్సీ నేతకాని సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఏటూరునాగారం, ఏజెన్సీ లో ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి కాలంతో పాటు ఇక్కడే బ్రతుకును వెళ్లదీస్తున్న నేతకాని కులస్థులకు భూమి పై భుక్తి పై హక్కులు లేకపోవడం, కల్పించకపోవడం ప్రజా హక్కులను కాలరాయడమే అని ఏజెన్సీ నేతకాని కుల హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం శ్రవణ్ కుమార్ అన్నారు. ఎక్కడైనా జీవించే హక్కు ఉందని, ప్రజల కోసమే మా ప్రభుత్వాలు ఉన్నాయని గొప్పలు చెప్పుతున్న ప్రభుత్వాలు, మీకోసం మేమున్నామని చెపుతున్న రాజకీయ పార్టీలు ఈ ఏజెన్సీ ప్రాంతంలో మా హక్కుల కోసం నోరు మేదపక పోవటం వారి స్వార్థ రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. ఓట్లకు మాత్రమే మేము పనికి వస్తున్నామా, మాకు ఎందుకు హక్కులు కల్పించరో , ఎప్పుడు కల్పిస్తారో సమాధానం చెప్పాలని ప్రభుత్వాలని, రాజకీయ పార్టీలను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## కిన్నెరసానిలో విద్యార్థుల క్రీడల సందడి





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** కిన్నెరసాని క్రీడా పాఠశాల ప్రాంగణంలో గురువారం గిరిజన ఆశ్రమ పాఠశాలల రాష్ట్రస్థాయి బాల బాలికల క్రీడా పోటీల కార్యక్రమాన్ని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం ప్రతీక్ జైన్ ప్రారంభించినారు. మొదటగా ఆరు జోన్ల నుండి విద్యార్థినీ విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు జరిగాయి. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పీ.మణెమ్మ, ఏసిఎంఓ టి.రమణయ్య, జిసిడిఓ పీ.అలివేలుమంగతాయారు, ఏఎస్ఓ బొల్లి గోపాలరావు, ఏ ఎస్ ఓ లు వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, నెహ్రు, ఏటీడీవోలు చంద్రమోహన్, జహీరుద్దీన్, నరసింహారావు, రూపా దేవి, ప్రధానోపాధ్యాయులు చందు, బుచ్చి రాములు, బద్రు, నామ, నాగమణి, వీరమ్మ, శారదా, భద్రమ్మ, సామ్రాజ్యం, చంద్రకళ సంక్షేమ అధికారులు పవన్, రాంబాబు, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా



**తెలంగాణ వీణ/ఏలూరు:** ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా క్లైయిమ్స్ మరియు అభ్యంతరాలను పరిశీలించడానికి అలాగే నమోదు చేయించుకోవడానికి ఎన్నికల కమీషన్ ఈనెల 12వ తేదీ వరకు గడువు పొడిగించడం దృష్ట్యా పూర్తిస్థాయిలో ఓటరు జాబితాకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ నియోజకవర్గ ఇఆర్ఓలు, ఏఇఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో ఎలక్ట్రారోల్ కు సంబంధించి అంశములైన పిడబ్ల్యూ ఓటర్లు ఎక్కువగా తగ్గడానికి కారణాలపై, అలాగే 18-19 సంవత్సరాల ఓటర్లుగా నమోదు కాకపోవడానికి గల కారణాలు ప్రోస్పెరిటీ ఓటర్సు గురించి, ఫారం-6 ద్వారా 18 సంవత్సరాలు దాటిన వారు ఓటరు నమోదు, ఆన్ లైన్ అప్లికేషన్ల గురించి మరియు ఆన్ లైన్ ఆఫ్ లైన్ అప్లికేషన్, మరణాలు, వలసలు రీజన్ గురించి జండరు రేషియో గురించి, ఫారం డిస్పోజిబుల్ పంపిణీ స్టేటస్ మరియు ఇప్పిటి వరకు స్వీకరణ, పోలింగ్ స్టేషన్సు, లొకేషన్స్, కలెక్షన్స్ తదితర అంశాలపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ నియోజకవర్గాల వారీగా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, జెడ్పి సిఇఓ కె. ఎస్.ఎస్. సుబ్బారావు, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు ఎన్ఎస్ కె ఖాజావరి, ఎ. అద్దయ్య, డిప్యూటీ కలెక్టర్స్ కె. గీతాంజలి, జివివి సత్యనారాయణ, తహశీల్దార్లు బి. సోమశేఖర్, నాంచారయ్య, సుమతి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, పాల్గొన్నారు.

## సింగరేణి చైర్మన్‌గా బలరాం నాయక్

**- అంబేద్కర్ సంక్షేమ సంఘం హర్షం - కొత్త బావులు ప్రారంభం కావాలి**

**- నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి రావాలి - ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి కాలరీస్ సంస్థకు నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఎన్.బలరాం నాయక్ నియమితులు కావడం పట్ల భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బస్టాండ్ సెంటర్లో గురువారం జరిగిన సమావేశంలో భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ అంకితభావం దీక్ష దక్షతలు కలిగిన సింగరేణి డైరెక్టర్(పా) బలరాంని నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమించడం అభినందనీయమన్నారు. చిన్న గ్రామస్థాయి నుండి కష్టపడి చదివి అంకితభావం కృషితో అత్యున్నతమైన ఐఆర్ఎస్ సాధించి వృత్తిపరంగా విశిష్ట సేవలందిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న వారి సేవలను గుర్తించి ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అంబేద్కర్ వారసుడు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో బలరాంకి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవిని కట్ట పెట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు, రాష్ట్ర చర్మకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కూసపాటి శ్రీనివాసులు కూడా అభినందనలు తెలుపుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో కొత్త బావులు కొత్త ప్రాజెక్టుల కోసం కృషి చేయాలని తద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని అన్నివేళలా వారికి భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అందెల ఆనందరావు కూసపాటి శ్రీనివాసులతో పాటు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు ఏజెన్సీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అపరబాలు అల్లి శంకర్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాండూరు ధనరాజ్ గుండా రమేష్ మందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ శుభ సందర్భంగా అందరికీ ఆచార్య డాక్టర్ మద్దెల స్వీట్లు కేకులు పంచిపెట్టారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ వీణ/ములుగు ప్రతినిధి:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించిన పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క గారి ఆదేశాలమేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్,నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ గార్ల సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు గారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పాల్గొని దరఖాస్తు ఫారం లోని సందేహాలకు వివరణ ఇస్తూ ప్రజలకు తెలియజేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ ప్రజా పాలనలో అభయహస్తం ఐదు గ్యారంటీలను అమలు చేయడం ఎంతో ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని గడీల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గరీబ్ పాలనలో ప్రజలు ఎంతో స్వేచ్ఛగా,సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమానంగా సమానత్వం సమన్యాయం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫలాలు అందుతాయని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్న 200 నుండి 500 రూపాయలు అయ్యేటివని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు ఫారం కూడా లబ్ధిదారుడిని ఇంటికి వెళ్లి ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారని అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా దరఖాస్తు చేసుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం బీదల కోసం బడుగు జనం కోసం పల్లె ప్రజల కోసం అణగారిన జనాల అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్, పిఏసిఎస్ వైస్ ప్రెసిడెంట్ చెన్నూరు బాలరాజు,జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీను, మండల నాయకులు ఉమ్మనేని రమేశ్,వార్డ్ సభ్యుల రంజిత్, తెల్లం నాగమణి, మహిళ టౌన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల సరితక్క, ఏళ్లేశ్ గౌడ్, కందుకూరి సుధాకర్ అధికారులు పాల్గొన్నారు.

## రెండో టెస్టు భారత్‌దే: సునీల్ గావస్కర్



కేప్‌టౌన్: భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో మొదటి రోజు 23 వికెట్లు కోల్పోయింది. సౌతాఫ్రికా 55 పరుగులు చేసి ఆలౌటైంది. సిరాజ్ ఆరు వికెట్లు తీసి సౌతాఫ్రికా వెన్నువిరిచాడు. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులు చేసి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయి 62 పరుగులతో ఆటను కొనసాగిస్తోంది. ఇప్పటికే భారత్ 36 పరుగుల ఆధిక్యంలో ఉంది. మొదటి రోజు పేస్ బౌలర్లు విజృంభించడంతో 23 వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా చివరలో ఒక్క పరుగు కూడా చేయడకుండా ఆరు వికెట్లు కోల్పోయి చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది.రెండో టెస్టుపై టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ స్పందించారు. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయిందని, టీమిండియా ఇంకా ఆధిక్యంలో ఉండడంతో భారత్ పక్కా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న సఫారీ బ్యాటింగ్ ఆర్డర్ మిగిలిన ఆటగాళ్లు 150 నుంచి 200 పరుగులు చేయడం కష్టమైన పని కావడంతో టీమిండియా గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇన్నింగ్స్ తేడాతో గెలవకపోయిన మెరుగైన స్థితిలో భారత్ ఉంటుందని గావస్కర్ చెప్పారు.

## రెండో టెస్టులో భారత్ ఘన విజయం..

దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 78 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ యశస్విజైశ్వాల్ 28 పరుగులు, కెప్టెన్ రోహిత్ శర్మ 17 పరుగులు, గిల్ 10 పరుగులు, కోహ్లీ 12పరుగులు చేయడంతో భారత్ కేవలం 12 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దీంతో టీమిండియా 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా జట్టుపై గెలుపొందిది.అంతకుముందు రెండో ఇన్నింగ్స్ లో 105/3 స్కోరుతో గురువారం ఆట ప్రారంభించిన దక్షిణాఫ్రికా జట్టు 176 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో బుమ్రా 6 వికెట్లతో సఫారీ వెన్ను విరిచాడు. ముకేశ్ కుమార్ రెండు వికెట్లు పడగొట్టగా.. సిరాజ్, ప్రసిద్ కృష్ణలు చెరో వికెట్ తీశారు.దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ లో 55 పరుగులకే కుప్పకూలింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 153 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్ 98 పరుగుల ఆధిక్యం



సాధించింది. ఈ విజయంతో భారత్, టెస్టు సిరీస్ ను 1-1తో సమం చేసింది.

## తిరుగులేని టాప్ సీడ్లు..
## క్వార్టర్ ఫైనల్లో స్పెయిన్ బుల్



ఆస్ట్రేలియాలో జరుగుతున్నబ్రిస్బేన్ ఇంటర్నేషనల్ టోర్నీలో టాప్ సీడ్లు రఫ్ఫాడిస్తున్నారు. మరో వైపు ఏడాది తర్వాత పునరాగమనం చేసిన మాజీ వరల్డ్ నంబర్ 1 రఫెల్ నాదల్ జోరు కొనసాగిస్తున్నాడు. తొలి పోరులోనే మూడో సీడ్ డొమ్నిక్ థీమ్‌ను చిత్తు చేసిన స్పెయిన్ బుల్ గురువారం జేసన్ కబ్లర్‌ను మట్టికరిపించాడు. వరుసగా రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించిన రఫా.. 6-1, 6-2తో కబ్లర్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు.'ఈ విజయం నాకెంతో ప్రత్యేకం. వరుసగా రెండు విజయాలు సాధించడం పట్ల చాలా సంతోషంగా ఉన్నా. మ్యాచ్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడాలని, నాదైన షాట్లతో విరుచుకుపడాలని అనుకున్నా. ఈ విజయంతో రేపు జరిగే మ్యాచ్‌లో ఆడే అవకాశం దక్కింది' అని మ్యాచ్ అనంతరం రఫా తెలిపాడు.

## కొత్త ఏడాదిలో అదిరిన బోణీ.. డబ్ల్యూటీసీలో మళ్లీ అగ్రస్థానానికి టీమిండియా



కొత్త ఏడాది మొదలైన నాలుగు రోజుల్లోనే భారత జట్టు అదిరిపోయే బోణీ కొట్టింది. వరల్డ్ నంబర్ 1గా దక్షిణాఫ్రికాపై గడ్డపై అడుగుపెట్టిన రోహిత్ సేన కీలకమైన కేప్‌టౌన్‌లో చిరస్మరణీయ విజయం సాధించింది. రెండు టెస్టుల సిరీస్‌ను సమం చేయడమే కాకుండా 12 కీలక పాయింట్లు సాధించింది. దాంతో, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-25(2023-25) పట్టికలో మళ్లీ అగ్రస్థానానికి చేరుకుంది.ప్రస్తుతం భారత్ 54.16 విజయాల శాతంతో టాప్‌లో ఉండగా.. 50 శాతంతో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. నిరుడు టెస్టు గదను తన్నుకుపోయిన ఆస్ట్రేలియా నాలుగో స్థానం దక్కించుకోగా.. న్యూజిలాండ్‌పై తొలి టెస్టు విజయంతో చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్ ఐదో స్థానంలో ఉంది.


## వార్నర్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. రిటైర్ అయ్యాక అలా అలరించబోతున్న ఢిల్లీ కెప్టెన్



తన కెరీర్‌లో చివరి టెస్టు ఆడుతున్న ఆసీస్ క్రికెట్ జట్టు ఓపెనర్ డేవిడ్ వార్నర్.. ఈ ఏడాది జరుగబోయే టీ20 వరల్డ్ కప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి పూర్తిగా తప్పుకునే అవకాశా లున్నాయి. మరి టీ20 వరల్డ్ కప్ తర్వాత వార్నర్ ఏం చేస్తాడు..? మైదానంలోకి దిగితే అభిమానులను తన ఆటతో పాటు తనదైన హావభావాలు, డాన్సులతో అలరించే ఈ దిగ్గజ ఆటగాడు.. త్వరలోనే వ్యాఖ్యాతగా అవతారమెత్తనున్నట్టు సమా చారం. ఈ ఏడాది చివర్లో అతడు కామెంటేటర్‌గా అతడు ఎంట్రీ ఇవ్వనున్నట్టు తెలుస్తున్నది.భారత జట్టు 2024 నవంబర్ - డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటన వెళ్లనున్నది. బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో వార్నర్.. కామెంటేటర్‌గా కొత్త పాత్రలో కనిపించనున్నట్టు క్రికెట్ ఆస్ట్రేలియా వర్గాలు చెబుతున్నాయి. వార్నర్ కామెంట్రీ బాక్స్‌లోకి వస్తే అది అతడి ఫ్యాన్స్‌తో పాటు క్రికెట్ అభిమానులకు పండుగే అని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## అత్యధిక గోల్స్‌తో రికార్డు.. మారడోనా అవార్డుకు ఎంపికైన రొనాల్డో

పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో ప్రతిష్ఠాత్మక అవార్డుకి ఎంపికయ్యాడు. 2023లో అత్యధికంగా 54 గోల్స్ కొట్టినందుకు మారడోనా అవార్డుకు ఎంపికయ్యాడు. దుబాయ్ గ్లోబ్ సాకర్ అవార్డ్స్ పండుగలో జనవరి 19వ తేదీన.. ఈ ఫార్వర్డ్ ప్లేయర్ బెస్ట్ గోల్ స్కోరర్ అవార్డును అందుకోనున్నాడు.38 ఏండ్ల రొనాల్డో59 మ్యాచుల్లోనే 54 గోల్స్ సాధించాడు. ఈ స్టార్ ప్లేయర్ ఈ గతంలో ఐదు పర్యాయాలు టాప్ గోల్ స్కోరర్‌గా నిలిచాడు. 2011, 2013, 2014, 2015లో రొనాల్డో అత్యధిక గోల్స్ సాధించాడు. రొనాల్డోకు ఫ్రాన్స్ యువ కెరటం ఎంబాపే, ఇంగ్లండ్ స్టార్ హ్యారీ కేన్‌లతో పోటీ ఎదురైంది.కానీ, వాళ్లిద్దరూ.. 52




గోల్స్‌తో సంయుక్తంగా రెండో స్థానానికే పరిమితమయ్యారు.

ఇంగ్లండ్ యంగ్‌స్టర్ ఎర్లింగ్ హాలాండ్ 50 గోల్స్‌తో మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మరోవైపు వరల్డ్ కప్ విజేత లియోనల్ మెస్సీ మాత్రం 44 మ్యాచుల్లో 28 గోల్స్‌తో నిరాశపరిచాడు.ఖతార్‌లో నిరుడు జరిగిన ఫిఫా వరల్డ్ కప్ రొనాల్డో కెరీర్‌ను మలుపుతిప్పిందనే చెప్పాలి. టోర్నీ ఆరంభానికి ముందు రోజు ఇంగ్లండ్ జర్నలిస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతడు మాంచెస్టర్ యునైటెడ్‌క్లబ్ యాజమాన్యం తీరును తప్పుపట్టాడు. దాంతో, మాంచెస్టర్ క్లబ్ రొనాల్డోతో ఒప్పందం రద్దు చేసుకుంది. మెగా టోర్నీ అనంతరం ఈ స్టార్ ప్లేయర్‌ను అల్ నస్రీ క్లబ్ రికార్డు ధరకు సొంతం చేసుకుంది. రెండున్నర ఏండ్ల కాలానికి రూ.4,400 కోట్లకు కాంట్రాక్టు కుదుర్చుకున్న విషయం తెలిసిందే.

## కేప్‌టౌన్ పిచ్‌పై నోరు మెదపరేమి..
## ఐసీసీపై మండిపడిన హిట్‌మ్యాన్

దక్షిణాఫ్రికా పర్యటనలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డు నెలకొల్పాడు. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్‌లో ఆసియా జట్ల సారథులు భంగపడిన చోట హిట్‌మ్యాన్ విజయ ఢంకా మోగించాడు. దాంతో, న్యూలాండ్స్‌లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన రోహిత్ సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన టీమిండియా కెప్టెన్ పిచ్ రేటింగ్స్ విషయంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అనుసరిస్తున్న విధానాన్ని తప్పుపట్టాడు. ఐసీసీ ఇకనైనా ద్వంద్వ వైఖరిని మానుకోవాలని సూచించాడు.'ఈ మ్యాచ్‌లో ఏం జరిగిందో చూశాం. పిచ్ ఎలా ప్రవర్తించిందో గమనించాం. అయితే.. కేప్‌టౌన్ లాంటి పిచ్‌ల గురించి నేను పెద్దగా ఆలోచించడం లేదు. కానీ, భారత పిచ్‌లపై పదే పదే నోరు పారేసుకోవద్దని ఐసీసీని కోరుతున్నా. మేము ఇక్కడికి వచ్చిందే సవాళ్లను ఎదుర్కోవడానికి. భారత పర్యటనకు వచ్చే జట్లకు కూడా అక్కడ అలాంటి పరిస్థితులే ఎదురవుతాయి. అందుకని పిచ్‌లకు



రేటింగ్స్ ఇచ్చేటప్పుడు మ్యాచ్ రిఫరీలు నిజాయతీగా వ్యవహరించాలి' అని రోహిత్ పరోక్షంగా ఐసీసీ ద్వంద్వ వైఖరిపై విమర్శలు గుప్పించాడు.కేప్‌టౌన్‌లో జరిగిన రెండో టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. పేసర్లు బుమ్రా, సిరాజ్ నిప్పులు చెరగడంతో రెండు రోజుల్లోనే టీమిండియా మ్యాచ్‌ను ముగించింది. దాంతో, సఫారీ జట్టు బ్యాటింగ్ కోచ్ అష్వెల్ ప్రిన్స్ పిచ్‌ను తప్పుపట్టాడు.అయితే.. ఐసీసీ రిఫరీలు మాత్రం మౌనంగా ఉండిపోయారు. కానీ, వన్డే వరల్డ్ కప్ ఫైనల్, ఫైనల్ జరిగిన ఈడెన్ గార్డెన్స్, ముంబైలోని వాంఖడే పిచ్‌లపై రిఫరీలు నానా రచ్చ చేసింది. ఈ రెండింటిని సాధారణ పిచ్‌లుగా పేర్కొంది. అంతేకాదు నిరుడు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో ఇండోర్ పిచ్‌కు కూడా ఐసీసీ చెత్త రేటింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

## ఇంతలోనే అంత విధ్వంసమా..? ఒకేరోజు 23 వికెట్లు నేలకూలడంపై సచిన్ ఇంట్రెస్టింగ్ ట్వీట్

భారత్ దక్షిణాఫ్రికా మధ్య కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో ఇరు జట్ల బౌలర్లు వికెట్ల పండుగ చేసుకున్నారు. రెండు జట్లు ఒక మారు ఆలౌట్ అవడమే గాక రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయింది. దీంతో ఒక్క రోజే 23 వికెట్లు నేలకూలాయి. బౌలర్లు విజృంభించిన తొలి రోజుపై టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఆసక్తికర ట్వీట్ చేశాడు. ఇది నమ్మశక్యంగా లేదని, తాను ఫ్లైట్ ఎక్కి ఇంటికి వచ్చేలోపే ఓ జట్టు ఆలౌట్ అయిందని ఎక్స్ (ట్విటర్) వేదికగా రాసుకొచ్చాడు.తొలి రోజు మ్యాచ్ ముగిసిన తర్వాత సచిన్ ట్విటర్‌లో స్పందిస్తూ '2024లో క్రికెట్ ఒకే రోజు 23 వికెట్లు నేలకూలడంతో మొదలైంది. ఇది నమ్మశక్యంగా లేదు. సౌతాఫ్రికా ఆలౌట్ అయినప్పుడు నేను ఫ్లైట్ ఎక్కాను. ఇప్పుడు (తొలి రోజు ఆట ముగిసేటప్పటికీ) ఇంటికొచ్చి టీవీలో మ్యాచ్ చూద్దామని చూస్తే సౌతాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయిందని కనబడుతోంది. ఈ గ్యాప్‌లో నేను ఏం మిస్ అయ్యాను..?' అని రాసుకొచ్చాడు. సచిన్ ట్వీట్‌పై నెటిజన్లు కూడా ఫన్నీ మీమ్స్‌తో కామెంట్స్ చేస్తున్నారు.



# రెబల్ స్టార్ ప్రభాస్ ఇకపై అలాంటి కథలే ఎంపిక చేసుకుంటాడట!



ప్రతి పాత్రను ఓ సవాలుగా స్వీకరించి అభిమానులను అలరించడమే తన లక్ష్యమంటున్నాడు రెబల్ స్టార్ ప్రభాస్. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొంటూ కథలను ఎంపిక చేసుకుంటానని చెప్పారాయన. ప్రభాస్ తాజా చిత్రం 'సలార్' భారీ వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. ఈ సినిమాకు 'శౌర్యాంగ పర్వం' పేరుతో సీక్వెల్ రూపొందించబోతున్న విషయం తెలిసిందే. 'సలార్' విజయవంతమైన సందర్భంగా ప్రభాస్ మీడియాతో మాట్లాడారు. 'సలార్' సీక్వెల్, తదుపరి ప్రాజెక్టుల విశేషాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు."సలార్-2' స్క్రిప్టు పూర్తయ్యింది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభిస్తాం. ఈ సీక్వెల్ కోసం నా అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని నాకు తెలుసు. మరికొన్ని రోజుల్లో ఈ ప్రాజెక్టు అప్‌డేట్స్ ఇస్తాం. నాకు విభిన్న నేపథ్య కథల్లో నటించాలని ఉంది. ప్రేక్షకుల నుంచి 'సలార్'కు వచ్చిన స్పందనే నా తర్వాతి సినిమాలకూ వస్తుందని ఆశిస్తున్నా. ప్రస్తుతం హారర్, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో నటిస్తున్నా" అని చెప్పారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందిన 'సలార్'లో యాక్షన్ సీక్వెన్స్, నేపథ్య సంగీతం ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగించాయి.


# నాగార్జున నా సామి రంగ డిజిటల్ రైట్స్, ట్రైలర్ అప్‌డేట్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున త్వరలోనే నా సామి రంగ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని తెలిసిందే. విజయ్ బిన్ని డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన నా సామి రంగ టైటిల్, ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది.రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ బయటకు వచ్చాయి. నా సామి రంగ ట్రైలర్‌ను జనవరి 9న విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. మరోవైపు ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం డిస్నీహాట్ స్టార్ దక్కించుకుంది. ఇప్పటికే నా సామి రంగ టైటిల్ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది.ఈ సాంగ్‌కు డైరెక్టర్ విజయ్ బిన్ని అండ్ టీం డ్యాన్స్ చేసిన వీడియోను శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది.ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్ అచ్చ తెలుగు అమ్మాయిలా




లంగావోణిలో వరలక్ష్మిగా అలరించబోతుంది. మరోవైపు అల్లరి నరేశ్ పోషిస్తున్న అంజిగాడు పాత్ర గ్లింప్స్ వీడియోను షేర్ చేయగా.. అంజిగాడు వచ్చేహెడు సూసారా.. సూసెయ్యండి.సూసెయ్యండి.. లేదంటే మాటోచ్చేత్తాది. అంటూ సాగే డైలాగ్స్ మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. ఎత్తుకెళ్లిపోవాలనిపిస్తుందే సాంగ్‌కు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ మూవీకి ఆస్కార్స్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని శ్రీనివాసా చిట్టూరి తెరకెక్కిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ అందిస్తున్నాడు. ఈ మూవీతో కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని నా డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నాడు.

# శివకార్తికేయన్ అయలాన్‌ను ఓవర్సీస్‌లో రిలీజ్ చేస్తుందెవరంటే..?




తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ కోలీవుడ్ హీరో శివకార్తికేయన్. ఈ స్టార్ హీరో బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి అయలాన్. ఆర్ రవికుమార్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో టాలీవుడ్ భామ రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే అయలాన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శివకార్తికేయన్ ఓ వైపు గగనంలో విహరిస్తుంటే.. అతడితోపాటే ఏలియన్ కూడా వెళ్తూ.. సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.అయలాన్ (తమిళ్)చిత్రాన్ని పొంగల్ 2024 కానుకగా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించేశారు. అయలాన్ తెలుగు వెర్షన్ జనవరి 12న సంక్రాంతి సందర్భంగా విడుదల చేస్తున్నట్టు మరో కొత్త లుక్ విడుదల చేశారు. ఇప్పటికే ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అయలాన్‌కు సంబంధించిన ఏదో ఒక లుక్ విడు దల చేస్తోంది శివకార్తికేయన్ టీం. తాజాగా అయలాన్‌ను ఓవర్సీస్‌లో హంసిని ఎంటర్‌టైన్‌మెంట్స్ విడుదల చేయనుంది. మరోవైపు మలేషియాలో ఎవరు విడుదల చేస్తున్నారనే దానిపై కూడా క్లారిటీ ఇచ్చారు మేకర్స్.ఈ విషయాన్ని తెలియజేస్తూ స్పెషల్ వీడియోను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని మలేషియాలో విడుదల చేయనుంది. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సాగే సినిమాలో శివకార్తికేయన్ ఇదివరకెన్నడూ కనిపించని విధంగా డిఫరెంట్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు ఇప్పటివరకు విడుదల చేసిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.అయలాన్‌లో శరద్ కేల్కర్, ఇషా కొప్పికర్, భానుప్రియ, యోగి బాబు, కరుణాకరన్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శివకార్తికేయన్ మరోవైపు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా కూడా చేస్తున్నాడు. 21గా వస్తున్న ఈ మూవీలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.

# వెంకీ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. వైజాగ్‌లో 'సైంధవ్' ప్రీ రిలీజ్ ఈవెంట్!




టాలీవుడ్ అగ్ర నటుడు వెంకటేశ్ నటిస్తున్న తాజా చిత్రం సైంధవ్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'హిట్' ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. వెంకట్ బోయనపల్లి నిర్మాత. వెంకటేష్ నటిస్తున్న 75వ చిత్రమిది కావడం విశేషం. సంక్రాంతి కానుకగా 13న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా విడుదల చేసిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లకు మంచి స్పందన వస్తుండగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించి మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు.ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్లాన్ చేశారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి దర్శకుడు శైలేష్ కొలను డిఫరెంట్‌గా ప్రమోషన్స్ మొదలుపెట్టగా.. ఈ ప్రమోషన్స్‌కు ఊహించని స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. దాంతో ప్రీ రిలీజ్ వేడుకను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. దానికోసం వైజాగ్‌లోని ఆర్ కే బీచ్ వద్ద ఉన్న గోకుల్ పార్కును ఎంచుకున్నారు. జనవరి 7న సాయంత్రం 5.30 గంటల నుంచి ఈ ప్రీ రిలీజ్ వేడుక జరుగనుంది.

# గోపీచంద్ 'భీమా' టీజర్ టైం ఫిక్స్.. ఎప్పుడంటే.?




టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా.. అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. భీమా టీజర్‌ను ఈ నెల 5న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా ఈ టీజర్ టైంను కూడా చిత్రబృందం ప్రకటించింది. రేపు మధ్యాహ్నం 1.11 గంటలకు టీజర్‌ను వదలనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలో గోపీచంద్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తుండగా.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నాడు.

# మమ్ముట్టి భ్రమయుగం నయా లుక్.. స్టన్నింగ్‌గా అమల్డ లిజ్ పోస్టర్



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా భ్రమయుగం. రాహుల్ శశీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీని బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి ఏదో ఒక లుక్ విడుదల చేస్తూ.. క్యూరియాసిటీ పెంచుతోంది మమ్ముట్టి అండ్ టీం.ఈ చిత్రంలో అమల్డ లిజ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ బ్యూటీ లుక్‌ను విడుదల చేశారు. ముక్కుపుడక, నడుముకు హారంతో ఆదివాసీ వ్యక్తిని పోలిన గెటప్‌లో ఉన్న అమల్డ లిజ్ లుక్ స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. ఈ లుక్ సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీ నుంచి ఇటీవలే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో డార్క్ షేడ్స్‌లో ఉన్న ఇల్లు కనిపిస్తుండగా.. దాని ముందు ఓ వ్యక్తి చేతిలో కాగడాను పట్టుకున్న లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది.మరోవైపు ఈ మూవీలో కీ రోల్ పోషిస్తున్న సిద్దార్థ్ భరతన్ లుక్ షేర్ చేయగా.. రక్తపు మరకలతో ఉన్న సిద్దార్థ్ భరతన్ డార్క్ షేడ్స్‌లో ఓ గుమ్మంలో నుంచి కాగడా పట్టుకొని.. కొంచెం భయంగా నడుచుకుంటూ వస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. ఈ చిత్రంలో అర్జున్ అశోకన్, జిసు సేన్ గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.భ్రమయుగం గతేడాది ఆగస్టులో షురూ అయి.. అక్టోబర్ 18న పూర్తయింది. ఈ చిత్రాన్ని మమ్ముట్టి టీం కేవలం రెండు నెలల్లోనే చిత్రీకరణ పూర్తి చేయడం విశేషం. ఈ చిత్రాన్ని ఒట్టపాలెం, కోచి, అథిరపల్లి టి ప్రాంతాల్లో చిత్రీకరించినట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. మమ్ముట్టి ఖాతాలో మరో మూడు మలయాళ సినిమాలు కూడా ఉన్నాయి. మమ్ముట్టి మరోవైపు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూకలో కీ రోల్ పోషిస్తున్నాడు.డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, టామ్ షైన్ ఛాకో, సుమిత్ నావల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హై బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీని థియేటర్ ఆఫ్ డ్రీమ్స్ అండ్ సరిగమ బ్యానర్లపై డోల్విన్ కురియాకోస్ జిన్ వీ అబ్రహాం, విక్రం మెహ్రా, సిద్దార్థ్ ఆనంద్ కుమార్ నిర్మిస్తుండగా.. మిధున్ ముకుందన్ సంగీతం అందిస్తున్నాడు.

# కూతురి పెళ్లిలో మాజీ భార్యకు కిస్ ఇచ్చిన అమీర్‌ఖాన్..

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ కూతురు ఐరా ఖాన్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ప్రియుడు, ఫిట్?నెస్ ట్రైనర్ నుపుర్ శిఖరే ను ఐరా వివాహం చేసుకున్నారు. బంధువులు, స్నేహితుల సమక్షంలో ఐరా, నుపుర్ రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ముంబైలోని ఓ హోటల్‌లో ఈ వేడుక ఘనంగా జరిగింది. వివాహం అనంతరం అదే హోటల్‌లో రిసెప్షన్ జరిగింది. ఇక ఈ వివాహ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వివాహానికి ఆమిర్ ఖాన్ మాజీ భార్య కిరణ్ రావు తన కొడుకు ఆజాద్ తో కలిసి హాజరయ్యారు. వధూవరులతో కలిసి ఫొటోలకు పోజిచ్చారు.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
S9 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email:
telanganaveenaofficial@gmail.com
Website:
https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written